


# మలబార్ గోల్డ్ షోరూంలో ఎక్స్క్లూజివ్ బ్రాండెడ్ జ్యువెలరీ షో

- **వివాహాలకు సంబంధించిన ప్రత్యేక డిజైన్లు**

**సిద్దిపేట నవంబర్22**

సిద్దిపేట మలబార్ గోల్డ్ షోరూం లో ఎక్స్క్లూజివ్ బ్రాండెడ్ జ్యువెలరీ షో ను శనివారం సిద్దిపేట మాలబార్ గోల్డ్ షోరూమ్ లో ప్రారబించామని స్టోర్ హెడ్ షరీక్ పరాప్ అన్నారు.. ఇట్టి షో సిద్ది పేట పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు తెలిపారు.ఈ నెల22వ తేదీ నుంచి30వ తేదీ వరకు కొనసాగుతుందని ఈ షోలో వివాహాలకు సంబంధించిన ప్రత్యేక డిజైన్లు రక రకాల జ్యూవెల్లరిలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు..ఈ కార్యక్రమంలోమేనేజర్ శివ మరియు స్వామి, మార్కెటింగ్ వజీద్ తదితరులు ఉన్నారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో వెజిటేబుల్ డే సెలబ్రేషన్స్..

- **కూరగాయల ప్రాముఖ్యతపై అవేర్నెస్**

**సికింద్రాబాద్, నవంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

సికింద్రాబాద్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం వెజిటేబుల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. నర్సరీ,ఎల్ కేజీ, యూకేజీ చిన్నారి విద్యార్థులకు ఈ సందర్భంగా వెజిటేబుల్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. దైనిందిన ఆహారంలో కూరగాయలను ఖచ్చితంగా తినాలని, వాటి వలన ఆరోగ్యం బాగుంటుందని, వెజిటేబుల్స్ లోని పోషకాల విలువల గురించి చిన్నారుల పేరేంట్స్ కు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కాగా ఈ సందర్భంగా చిన్నారులు వెజిటేబుల్స్ బొమ్మలు కలిగిన దుస్తులను ధరించి, కలర్ ఫుల్ గా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మిస్ట్రేస్ డాక్టర్ మంచాల వరలక్ష్మీ, టీచర్ల బృందం పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం...

- **భక్తి, బలం, ధైర్యానికి ప్రతిబింబంగా నిలిచే గొప్ప భక్తుడు శ్రీ హనుమంతుడు**
- **అయోధ్యపూర్ తండాలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ....**
- **ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. విజయ్ కుమార్,**

**సిద్దిపేట పవర్ , సిద్దిపేట బ్యూరో:**



కొందురు మండలం అయోధ్యపూర్ తండాలో శనివారం శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి బలం ధైర్యానికి శ్రీ హనుమంతుడు ప్రతిబింబంగా నిలుస్తారని, హనుమంతుని పూజించేవారు సకల సంతోషాలతో జీవిస్తారని అభిప్రాయపడ్డారు. శ్రీరామ రక్షకుడిగా, లంక యుద్ధంలో తమ పరాక్రమాన్ని ప్రదర్శించి తన భక్తిని తన భక్తిని, బలాన్ని యావత్ విశ్వానికి తెలియజేసిన ఘనుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మం ఉన్నంతవరకు భక్తులకు రక్షణగా శ్రీ హనుమంతుడు నిలుస్తారని మన హిందూ ధర్మం చెబుతుందని, భజరంగబలి సేవలో తరిస్తే మనకు మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్యపూర్ తండాలో నూతన దేవాలయం నిర్మాణంతోపాటు శ్రీ హనుమంతుని విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, నాయకులు రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య, పెంటనోళ్ళ యాదగిరి, గోపాల్ నాయక్, శేఖర్, రవి,సత్యం



# అమీర్‌పేట్‌లో రూ.25 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- **పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ హర్షం..**

**సికింద్రాబాద్, నవంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

అమీర్‌పేట్ డివిజన్‌లో రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు రక్షించారని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. పార్కు కోసం దశాబ్దాల క్రితం కేటాయించిన 1500 గజాల స్థలాన్ని కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా విచారణ ప్రారంభించింది. తాజా పరిశీలనలో భూమి ప్రభుత్వ ఆస్తి అని నిర్ధారించిన అధికారులు శనివారం సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్ పనులు ప్రారంభించారు. ఆ స్థలాన్ని సందర్శించిన డాక్టర్ నీలిమ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఆ స్థలంలో ప్రజావసరాలకు అనుగుణంగా ఆధునిక పార్కును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైడ్రా విధానం వల్ల కొందరి నాయకుల కుట్రలు,అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయని, ప్రభుత్వ ఆస్తులు రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు. పార్కు భూమి తిరిగి స్వాధీనం కావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వాడిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలు, టెంట్లు మరియు ఇతర సామగ్రి వేలం.

- **పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:**

సిద్దిపేట జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ (సాయుధ పోలీస్ దళం) పెద్ద కోడూరు గ్రామ శివారు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వాడిన ఎలక్ట్రికల్ ,ఎలక్ట్రానికల్ & బ్యాటరీలు వస్తువులు, టెంట్స్ , షామియానా, మరియు వివిధ రకాలైన డ్యామేజ్ అయిన ఇతర ఇనుము వస్తువుల గురించి పోలీస్ కమిషనర్ వేలం పాట ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు నిర్ణయించిన ధరలకు వేలం వేయబడతాయి, ఆసక్తి ఉన్నవారు మరియు వేలంపాటలో పాల్గొనెవరు తేదీ 25112025 ఉదయం 10 గంటలకు వేలం పాట జరుగు ప్రదేశానికి వచ్చి పేర్లు నమోదు చేసుకొని వేలంపాటలో పాల్గొని, వేలంపాట పూర్తి కాగానే వేలం డబ్బులు చెల్లించి పై వస్తువులు తీసుకొని వెళ్ళవచ్చని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్ తెలిపారు.ఏదైనా సందేహాలు ఉంటే ఈ 8712667416, 8712667422 నెంబర్లకు సంప్రదించాలని కోరారు




# ఇయ్యాల సికింద్రాబాద్ లో భారీ యూనిటీ మార్చ్ ర్యాలీ...

**సికింద్రాబాద్, నవంబర్ 22 ( సిద్దిపేట పవర్ ) :**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ లో నేడు ఆదివారం ఉదయం భారీ యూనిటీ మార్చ్ ర్యాలీ నిర్వహించనున్నారు. శనివారం సీతాఫల్మండిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో బీజేపీ నాయకులు, జిల్లా యువజన శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు సీతాఫల్మండి లోని శివాజీ విగ్రహం నుంచి చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు కొనసాగే యూనిటీ మార్చ్ ర్యాలీలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,ఎంపీ డా.కే.లక్ష్మన్, బీజేపీ రాష్ట అద్యక్షులు ఎన్.రామచంద్రరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ భారీ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని వారు కోరారు. మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు భరత్ గౌడ్,సారంగపాణి,రాజశేఖర్ రెడ్డి,కనకట్ల హరి,వెంకటేశ్ గౌడ్,ప్రభుగుప్తా,శ్యాంసుందర్, జిల్లా యువజన శాఖ అధికారి ఖుష్బూ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలి

**సిద్దిపేట పవర్ మద్దూరు నవంబర్ 22**

డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను. ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టం అమలుకన్న ముందు నియామకమైన వారికి టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, దానికి తగిన విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మద్దూరు మండలంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ ప్రమోషన్ పొందాలన్న వారు తప్పకుండా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులు కావాలని నిబంధన వల్ల ఉపాధ్యాయులు ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించే సమయంలోనే ఉపాధ్యాయులందరూ డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా నియాకమైనారు మరల వారికి టెట్ పేరిట తిరిగి పరీక్షలు రాయాలానడం సహితుకంగా లేదని అన్నారు. ఈ విషయంపై సుప్రీంకోర్టులో వేసిన రివ్యూ పిటిషన్ లో వాస్తవ పరిస్థితులు వివరించాలని అదేవిధంగా అవసరమైన సవరణలు చేయాలని అన్నారు. టెట్ సిలబస్ కూడా అశాస్త్రీయంగా ఉందని, బోధించే సబ్జెక్టుకు సంబంధం లేని విషయాలపై పరీక్ష పెట్టడం సరికాదని అలాగే కేటగిరీల వారీగా ఉత్తీర్ణత మార్కుల శాతం కూడా చాలా ఎక్కువగా ఉందని వాటిని హేతుబతికరించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వాలు వెంటనే సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరినీ ఎలాంటి ఆందోళనలకు గురి చేయకుండా టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో డిటిహెచ్ జిల్లా మండల బాధ్యులు బి నరసింహులు, జె మల్లేశం, ఎండి రఫత్ ఉమర్ సంపత్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



